# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

హుస్నాబాద్ : బీఆర్ఎస్ నాయకుడు కొడముంజ రమేశ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్, డిసెంబర్ 26 : హుస్నాబాద్ పట్టణానికి చెందిన రామక చంద్రమౌళిశర్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రమౌళిశర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హుస్నాబాద్ మండలం గాంధీనగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు కొడముంజ రమేశ్‌కు ఇటీవల గుండె చికిత్స పూర్తయి ఇంటికి రాగా ఆయనను సతీశ్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**పుట్టినరోజు వేడుకలకు హాజరు..**

అక్కన్నపేట, డిసెంబర్ 26 : మండలంలోని కపూర్‌నాయక్ తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మల్లునాయక్ మనువడి పుట్టినరోజు వేడుకలకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారికి కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, ఎంపీపీ లక్ష్మీబీలూనాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, వంగ వెంక్రటామ్‌రెడ్డి, ఎడబోయిన తిరుపతిరెడ్డి, బొల్లి శ్రీనివాస్, గవ్వ వంశీధర్‌రెడ్డి, తిరుపతినాయక్ తదితరులు ఉన్నారు.

## ఇన్‌చార్జి ఎంపీడీవో అలీ

చేర్యాల, డిసెంబర్ 26 : చేర్యాల ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఎంపీవో మెహబూబ్ అలీకి ఉన్నతాధికారులు బాధ్యతలు అప్పగించారు. చేర్యాల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న సయ్యత్ తారిఖ్‌అన్వర్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఓఎస్డీగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో చేర్యాల ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న అలీకి ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగించారు.

## శ్రీదత్తసాయి జయంతి

వర్గల్, డిసెంబర్ 26 : నాచగిరి క్షేత్రంలోని ఉపదేవాలయమైన శ్రీదత్తసాయి మందిరంలో మార్గశిర శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని మంగళవారం శ్రీదత్తసాయి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు తీర్థప్రసాదాల స్వీకరించారు.

## సీపీఐ నాయకుడు ధర్మారెడ్డి మృతి

బెజ్జంకి, డిసెంబర్ 26 : మండల కేంద్రానికి చెందిన సీపీఐ నాయకుడు నిమ్మ ధర్మారెడ్డి(60) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈనెల 17న చిన్నకోడూర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లిన ధర్మారెడ్డి తిరిగి వస్తుండగా మండల కేంద్ర శివారులో రోడ్డుపై కట్టేసిన ఆవు తాడు ద్విచక్ర వాహనానికి తట్టి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే హైదరాబాద్ తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి మంగళవారం ధర్మారెడ్డి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వ్యక్తి ఆత్మహత్య

గజ్వేల్, డిసెంబర్ 26 : తాగినమైకంలో వ్యక్తి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన గజ్వేల్‌లో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. దుబ్బాక మండలం గోసాన్‌పల్లి గ్రామానికి చెందిన కరుణాకర్(35) కొంతకాలంగా గజ్వేల్‌లో నివాసం ఉంటున్నాడు. గతంలో కరుణాకర్ నిత్యం మద్యం తాగొచ్చి భార్యతో గొడవ పడుతుండడంతో ఆమె విడాకులిచ్చింది. మరో మహిళతో సహజీవనం సాగిస్తున్న కరుణాకర్ మద్యం తాగొచ్చి ఆమెతో గొడవపడుతూ నేను చనిపోతానంటూ బెదించేవాడు. మంగళవారం ఉదయం మద్యం మత్తులో కరుణాకర్ గజ్వేల్ సమీపంలోని అర్బన్ పార్కులో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన అటవీశాఖ అధికారులు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వానరానికి అంత్యక్రియలు

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 26 : వాహనం ఢీకొట్టడంతో మృతి చెందిన వానరానికి మద్దూరు పోలీసులు అంత్యక్రియలు నిర్వహించారు. మంగళవారం మద్దూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ సమీపంలో మెయిన్ రోడ్డుపై ఒక వానరాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందింది. దీంతో సమాచారం అందుకున్న ఏఎస్సై జగదీశ్వర్ ఆధ్వర్యంలో మృతి చెందిన వానరానికి రోడ్డు పక్కనే గుంత తీసి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులను గ్రామస్తులు అభినందించారు.

# వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గజ్వేల్, డిసెంబర్ 26 : ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో నేడు(బుధవారం) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శిబిరంలో యశోద సూపర్ స్పెషాలిటీ వైద్యులతో పరీక్షలు చేయడంతోపాటు సూచనలు అందిస్తారన్నారు.

**ఉచిత పశువైద్య శిబిరం..**

తొగుట, డిసెంబర్ 26 : పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ నిహారిక సూచించారు. మంగళవారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ గురించి వివరించారు. గోపాలమిత్రుల సేవలతోపాటు ఉచిత పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ భాస్కర్, వాజిద్, మహేందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా పోరాటం

హుస్నాబాద్‌లో సీపీఐ జెండా ఆవిష్కరిస్తున్న మల్లేశ్

హుస్నాబాద్, డిసెంబర్ 26 : సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా పోరాటం చేస్తామని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేశ్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్‌లోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్‌లో సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మల్లేశ్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సీపీఐ ఆవిర్భవించిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రజల వెంటే ఉంటూ బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం ఎన్నో ఉద్యమాలు చేశామన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు అయిలేని మల్లారెడ్డి, కొయ్యడ కొమురయ్య, సంజీవరెడ్డి, గూడ పద్మ, సుదర్శనాచారి, రాజ్‌కుమార్, కుమారస్వామి, మల్లయ్య, రాజయ్య, అక్బర్ పాల్గొన్నారు.

**చేర్యాలలో..**

చేర్యాల, డిసెంబర్ 26 : పట్టణంలోని అంగడి బజార్ వద్ద సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు అందె అశోక్ ఆధ్వర్యంలో సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఈరి భూమయ్య, యాదగిరి, నరసింహాచారి, బూరుగు సత్తయ్య, మమత, కత్తుల భాస్కర్‌రెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు.

**సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు మల్లేశ్**

**సిద్దిపేట టౌన్‌లో..**

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 26 : సిద్దిపేటలోని ఎల్ల గురువారెడ్డి భవన్ వద్ద సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, శంకర్, బన్సీలాల్, ఆరీఫ్, చంద్రం, సుధాకర్, భిక్షపతి, రమేశ్, పంపత్ తదితరులు పాల్గొన్నారు.

**అక్కన్నపేటలో..**

అక్కన్నపేట, డిసెంబర్ 26 : మండలంలోని గౌరవెల్లి, బొడిగపల్లి, పోతారం(జే), జనగామ గ్రామాల్లో సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఐ నాయకులు చిట్టల కొమురయ్య, మంద శ్రీనివాస్, బొజ్జపురి రాజు, మాచర్ల శ్రీనివాస్, గంభీరపు మధు, వెంకటయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనపై నేడు సన్నాహక సమావేశం

జిల్లాలోని ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో నేడు (బుధవారం) నిర్వహించే ప్రజాపాలన సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని అధికారులు మంగళవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. మండల కేంద్రాల్లో నిర్వహించే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు. ఈనెల 28 నుంచి ప్రారంభంకానున్న ప్రజాపాలనపై ప్రజాప్రతినిధులు, అధికారులకు అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**- జిల్లా నెట్‌వర్క్, డిసెంబర్ 26**

## ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

చేర్యాల, డిసెంబర్ 26 : ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి సూచించారు. వివేకానంద టీచర్స్ అసోసియేషన్ చేర్యాల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 5కే రన్‌ను సీఐ జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ప్రతిరోజు వ్యాయామం కోసం కచ్చితంగా సమయం కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై రామ్మోహన్, వీటీఏ సభ్యులు, పోలీస్ సిబ్బంది, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## మహా మండల పూజ

గజ్వేల్, డిసెంబర్ 26 : పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో మంగళవారం మహా మండల పూజ ఘనంగా నిర్వహించారు. అంతకుముందు అంగడిపేట హనుమాన్ ఆలయం నుంచి అయ్యప్ప ఆలయం వరకు అయ్యప్పస్వామి ఆభరణాలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. గజ్వేల్ పురవీధులు అయ్యప్ప శరణుఘోషతో మార్మోగాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, అయ్యప్ప స్వాములు మెట్టయ్య, శ్రీనివాస్, సురేశ్, బాలేశ్ పాల్గొన్నారు.

గంగమ్మ జలహారతి యాత్రలో గంగపుత్రులు

## గంగమ్మకు జల హారతి

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 26 : కోమటి చెరువు గంగమ్మ ఆలయ 28వ వార్షికోత్సవ వేడుకలను గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోయిగల్లి నుంచి కమాన్, గాంధీ విక్టరీ టాకీస్ చౌరస్తా మీదుగా మహిళలు మంగళహారతులతో గంగమ్మ తల్లి ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గంగపుత్ర సంఘం సభ్యులు జల పందిరితో కోలాటం ఆడుతూ ఆలయంలోకి వెళ్లి పూజలు చేశారు. చెరువులో జరిగిన తెప్పోత్సవంలో గంగపుత్రులు పాల్గొన్నారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. ఉత్సవంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మల్లేశం, నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గౌరవెల్లి అధ్యక్షుడి సస్పెన్షన్

అక్కన్నపేట, డిసెంబర్ 26 : హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని బీఆర్ఎస్ గౌరవెల్లి గ్రామ అధ్యక్షుడు బైరగొని శ్రీనివాస్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీనివాస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసినట్లుగా గుర్తించామన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ నిర్ణయాలను గౌరవిస్తూ, క్రమశిక్షణగా పనిచేయాలని సూచించారు. పార్టీలో ఉంటూ కోవర్ట్‌గా పని చేస్తే సహించేది హెచ్చరించారు. భవిష్యత్‌లో పార్టీ తీసుకునే నిర్ణయాలకు నాయకులు, కార్యకర్తలు కట్టుబడి ఉండాలన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 26 : మద్దూరు మండలం గాగిళ్లాపూర్‌లో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామస్తులకు అధికారులు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లు కృష్ణవేణీచంద్రమౌళి, ఉప సర్పంచ్ మాధవీగోపాల్, ఏఎన్ఎం నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పరిశీలకుడిగా వెంకటస్వామిగౌడ్

సిద్దిపేట, డిసెంబర్ 26 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాఘవపూర్‌లో పీఈటీగా విధులు నిర్వహిస్తున్న కర్రోళ్ల వెంకటస్వామిగౌడ్ పరిశీలకుడిగా ఎంపికయ్యారు. ఈనెల 28 నుంచి 30 వరకు అండర్ -14, 17 విభాగంలో నాగర్‌కర్నూలు జిల్లా చారకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పరిశీలకుడిగా ఆయన వ్యవరించనున్నారు. ఈ సందర్భంగా వెంకటస్వామిని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి పన్యాల రామేశ్వర్‌రెడ్డి, జడ్పీహెచ్ఎస్ రాఘవపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుభార్గవి ఉపాధ్యాయులు అభినందించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

**సిద్దిపేట మెయిన్ బ్రాంచ్**

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

**శ్రీమతి తూముల ఎల్లవ్వ, భర్త. శ్రీ తూముల బాలయ్య (అప్లికెంట్) & శ్రీ పొలస వినయ్ కుమార్, తండ్రి. శ్రీ పొలస బాపూరావు (కో-అప్లికెంట్)** నుండి సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**కు బకాయి **రూ. 30,82,281.07** (30.11.2023 **వరకు వడ్డీ ఛార్జ్ చేయబడినది**) + వడ్డీ+ ఇతర చార్జీలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట మెయిన్ బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే **లాంఛనప్రాయ స్వాధీనం** చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే'' ప్రాతిపదికన **11-01-2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర: **రూ. 20,84,000/-** మరియు బయానా డిపాజిట్: **రూ.2,08,400/-**

**న్యాయోచిత తనఖాపెట్టిన ఆస్తి: శ్రీమతి తూముల ఎల్లవ్వ, భర్త తూముల బాలయ్యకు** చెందిన 200 చ.గజాల మొత్తంలో 25 చ.గజాల విస్తీర్ణపు UDS భూమి మరియు 955 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో తెలంగాణ, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట, ప్రశాంత్ నగర్, హైదరాబాద్ రోడ్, కలెక్టర్ ఆఫీస్ వెనుకగల ''పిన్నాస్ ఎన్‌క్లేవ్'' అపార్ట్‌మెంట్‌లో రెండవ అంతస్తు, ప్లాట్ నం.41, సర్వే నం. 1303లో ప్లాట్ నం. S1 (1/8వ వంతు వాటా), ఇంటి నం. 18-19-27/3/A కలిగిన నివాస ఇల్లు. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: 21''-00 వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నం.42, తూర్పు: ప్లాట్ నం. 40, పడమర: 21''-00 వెడల్పు రోడ్. **ప్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: 06'-06'' వెడల్పు కారిడార్, తూర్పు: ఖాళీ, పడమర: ఖాళీ.

**సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు: తెలియవు**

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in, http://www.ibapi.in &** సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ అనగా **www.mstcecommerce.com**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది: 26-12-2023
ప్రదేశం: సిద్దిపేట

**అధీకృత అధికారి**

**స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద పట్టబడ్డ 30/15 రోజుల అమ్మకం ప్రకటన**

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.